అఖిలాండేశ్వరి దేవస్థానం వార్షికోత్సవం


పూజలందుకుంటున్న అమ్మవారు

మంగళగిరి: మంగళగిరి స్టేషన్ రోడ్‌లోని అఖిలాండేశ్వరి అమ్మవారి దేవస్థానంలో బుధవారం దేవస్థానం 16వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీ చక్ర పూజ, సహస్ర నామార్చన, పంచ హారతులు, మంత్రపుష్పం, సాయంత్రం పవళింపు సేవ పూజలు జరిగాయి. అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. దేవస్థానం చైర్మన్ కాలారి సుబ్బారావు, వసంత దంపతులు, భక్త బృందం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు


తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న చిన్నారులు

తాడికొండ: తాడికొండ మండలం లాం గ్రామంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు వారి పిల్లలతో పాదపూజ కార్యక్రమం హిందూ కళాశాల విశ్రాంత సంస్కృత విభాగాధిపతి డాక్టర్ దివి నరసింహ దీక్షితులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాద పూజవిశిష్టతను తెలియజేశారు. మరో అతిథి ఇంటర్ స్టేట్ కో–ఆర్డినేటర్ మరియు ఇండియన్ రెడ్‌క్రాస్ యూత్ అధ్యక్షుడు గుంటూరు కళాపీఠం అధ్యక్షు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చక్కటి భారతీయ సంస్కృతిని వసంత పంచమి రోజున పాఠశాలలో నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. పాఠశాల వైస్ చైర్మన్ చుక్కపల్లి రమేష్, డైరెక్టర్లు చుక్కపల్లి రాకేష్, చుక్కపల్లి ప్రియాంక, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషారాణి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవం.. ఆసరా మహోత్సవం

- స్టాల్స్ ఏర్పాటు చేసిన డ్వాక్రా మహిళలు
- పరిశీలించిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, నాయకులు
- ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం


నేత చీరలను పరిశీలిస్తున్న రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి


ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డ్వాక్రా మహిళలు, ఎంపీ విజయసాయిరెడ్డి తదితరులు

తాడేపల్లిరూరల్: మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం మంగళగిరి పట్టణ పరిధిలోని నిడమర్రు రోడ్డులో అంగరంగ వైభవంగా జరిగింది. ప్రభుత్వం నుంచి వివిధ రూపాల్లో ఆర్థిక సహాయం అందుకున్న అక్కచెల్లెమ్మలు సభా ప్రాంగణం వద్ద స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త గంజి చిరంజీవిలకు డ్వాక్రా మహిళలు ఘన స్వాగతం పలికారు. స్టాళ్లలో ఉంచిన నేత చీరలు, ఆహార పదార్థాలు, చిన్న చిన్న పరిశ్రమలలో తయారు చేసిన వస్తువులను ఎంపీ విజయసాయిరెడ్డి అధికారులతో కలసి పరిశీలించారు. చిన్నారులు భరతనాట్యం, కూచిపూడి నృత్యాలతో పాటు ప్రభుత్వానికి సంబంధించి వివిధ పథకాలపై నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎంపీ విజయసాయిరెడ్డి డ్వాక్రా మహిళలు, ఇతర నాయకులతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మంగళగిరి, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, తాడేపల్లి రూరల్ అధ్యక్షుడు మున్నంగి వివేకానందరెడ్డి, ఆదాం, సంకె సునీత, మునగాల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ హనుమంతరావు

మంగళగిరి: మండల పరిధిలోని నవులూరులోని గంగా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి వారి దేవస్థానంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న స్వామివార్ల ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా బుధవారం గణపతి, పార్వతి అమ్మవారు, నందీశ్వరుడు, ద్వార పాలకులు, చండీశ్వరుడు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శాంతి పాఠం, గణపతి పూజ, పుణ్యాహవచనం, ఆదివాస హోమాలు, శాంతి కల్యాణోత్సవం పూజలు జరిగాయి. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ నాయకులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, ఈదులమూడి డేవిడ్ స్వామివార్లను దర్శించుకుని పూజలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్ తాడిబోయిన గంగయ్య, ట్రస్ట్ బోర్డు సభ్యులు కోడూరు నారాయణ, బాణావత్ లక్ష్మీబాయి, మంద్రు రత్నకుమారి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డక శివపార్వతి, నాయకులు దొడ్డక కృష్ణ, తాడిబోయిన గంగయ్య, సుబ్బారావు, దేవస్థానం ఈఓ పి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్‌లో ఘనంగా వసంత పంచమి


రాధాశ్యామ్ సుందరులకు పుష్పాభిషేకం నిర్వహిస్తున్న ముకుంద మాధవ్‌దాస్, చక్రధరి దాస్

తాడేపల్లిరూరల్: మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఉండవల్లిలోని ఇస్కాన్ టెంపుల్‌లో బుధవారం రాధాశ్యామ సుందరుల 22వ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షుడు చక్రధరి దాస్ మాట్లాడుతూ రాధాశ్యామ సుందరుల 22వ వార్షికోత్సవం మరియు వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున మంగళహారతి, పూజ కార్యక్రమాలు నిర్వహించామని, భజనలు, కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం రాధా శ్యామసుందరులకు 1000 కేజీలతో పుష్పాభిషేకం గావించామని, అదేవిధంగా 108 రకాలతో భాగా సమర్పించామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు.

నీతి నిజాయితీలకు మారుపేరు సంజీవయ్య

తాడికొండ: నీతి, నిజాయితీలకు మారుపేరు దామోదరం సంజీవయ్య అని ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం రాజకీయ నాయకులు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని మచిలీపట్నం పోర్టు ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్ అన్నారు. బుధవారం దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకొని గుంటూరులోని ఎమ్మెల్యే సుచరిత కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

రేపు రథసప్తమి వేడుకలు

తాడేపల్లిరూరల్: పెనుమాకలో వేంచేసియున్న వైష్ణవ మహాదివ్య క్షేత్రంలో ఈనెల 16వ తేదీ రథసప్తమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వైష్ణవ మహాదివ్య క్షేత్ర సేవా సంఘం అధ్యక్షుడు చలవాది మల్లికార్జునరావు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన స్వామివారి దేవాలయంలో రథసప్తమి వేడుకలను నిర్వహించనున్నామని తెలిపారు. కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో గల మాడవీధులలో ఉదయం 6 గంటలనుంచి రాత్రి 7 గంటల వరకు తిరుమల వాస్తవులు అంగరంగ వైభంగా జరుగుతాయని వివరించారు. అనంతరం రథసప్తమి వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

షూటింగ్‌లో కేఎల్‌యూ విద్యార్థికి బంగారు పతకాలు



తాడేపల్లిరూరల్: స్థానిక వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో సీఎస్ఐటీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి జూనియర్ వరల్డ్‌కప్‌లో రెండు బంగారు పతకాలు సాధించినట్లు వర్సిటీ క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు. బుధవారం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 12 నుంచి 18వ తేదీ వరకు స్పెయిన్‌లో జరుగుతున్న జూనియర్ వరల్డ్‌కప్ పోటీలలో తమ విశ్వవిద్యాలయంలో సీఎస్ఐటీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మద్దినేని ఉమామహేష్ రైఫిల్ షూటింగ్‌లో ఒకే చాంపియన్ షిప్‌లో రెండు బంగారు పతకాలు సాధించి సంచలనం సృష్టించాడన్నారు. ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ బృందం పోటీలలో కూడా ఉమా మహేష్ బంగారు పతకాన్ని సాధించాడని వివరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రొ.వైస్ చాన్స్‌లర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎస్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమం విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ హనుమంతరావు, వ్యాయామ అధ్యాపకులు తదితరులు బంగారు పతకాలను సాధించిన ఉమామహేష్‌ను అభినందించారు.

వైభవంగా నృసింహుని మాలదీక్ష స్వీకరణ


మాలధారులకు వస్త్రాలు బహూకరిస్తున్న మురుగుడు, గంజి చిరంజీవి

మంగళగిరి: పట్టణంలో వేంచేసి ఉన్న పానకాల లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో బుధవారం వైభవంగా నృసింహుని మండల మాల దీక్ష స్వీకరణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి సేవ ట్రస్టీ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు వైఎస్సార్ సీపీ మంగళగిరి సమన్వయకర్త గంజి చిరంజీవి పాల్గొని నృసింహుని భక్తులకు మాలధారణ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, గంజి చిరంజీవిలు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ మాజీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాసరావు శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వార్ల సేవ ట్రస్ట్ పేరుతో ప్రతి ఏడాది నృసింహుని మాల ధారణ భక్తులకు దుస్తులను అందించడంతోపాటు, 41 రోజుల పాటు, దిగువ సన్నిధి లక్ష్మీ నారాయణ స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. తొలి విడతగా 140 మంది భక్తులు స్వామి వారి మండల దీక్ష స్వీకరించారు. దీక్ష స్వీకరించిన భక్తులకు దీక్ష వస్త్రాలను తోట శ్రీనివాసరావు ఉచితంగా అందజేశారు. దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల్ రెడ్డి, ఈదులమూడి డేవిడ్ రాజు, మునగాల మల్లేశ్వరరావు, ఆకురాతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

తాడేపల్లిరూరల్: మంగళగిరి నియోజవర్గంలోని దుగ్గిరాల గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు పార్టీ దుగ్గిరాల మండల అధ్యక్షులు శృంగారపాటి రత్నం బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు మాట్లాడుతూ దుగ్గిరాల జెండా చెట్టు వద్ద వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని, గురువారం సాయంత్రం 6గంటలకు రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త గంజి చిరంజీవి చేతులమీదుగా కార్యాలయం ప్రారంభమవుతుందన్నారు.

పీహెచ్‌సీల్లో కాన్పుల సంఖ్య పెంచాలి

ఫిరంగిపురం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాన్పులసంఖ్య పెంచేందుకు వైద్యులు కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి విజయలక్ష్మి అన్నారు. మండలకేంద్రంలోని ఫిరంగిపురం హెల్త్ వెల్‌నెస్ సెంటర్, నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీసం నెలకు పదికాన్పులు అయినా జరిగేలా చూడాలని వైద్యులకు సూచించారు. అనంతరం పలు అంశాలపై వైద్యులకు సూచనలు అందజేశారు. వైద్యాధికారులు ఫరీనాబేగం, యానీగ్రేస్, ఎస్తేరురాణి, శ్వేత ఉన్నారు.

రేషన్ ఆపరేటర్‌పై దాడి.. అట్రాసిటీ కేసు నమోదు

తాడికొండ: రేషన్ బియ్యం సరఫరా చేస్తున్న ఆపరేటర్‌పై దాడి చేసిన కేసులో తుళ్లూరు మండలం దొండపాడు గ్రామానికి చెందిన కొమ్మినేని శ్రీనివాసరావుపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తుళ్లూరు సీఐ సుభానీ తెలిపారు. వివరాల ప్రకారం రేషన్ సరఫరా ఆపరేటర్ మిట్టనోసుల కోటేశ్వరరావు బియ్యం పంపిణీకి దొండపాడు గ్రామానికి వెళ్లగా అదే గ్రామానికి చెందిన కొమ్మినేని కోటేశ్వరరావు వివాదానికి దిగి కులం పేరుతో దూషించాడు. ఇంటికి సమీపంలో పంపిణీ పాయింట్ వద్ద బియ్యం పంపిణీ చేస్తుండగా గొడవ పెట్టుకొని తన ఇంటి వద్దకు వచ్చి ఇవ్వాలంటూ కులం పేరుతో దూషించాడని ఇచ్చిన ఫిర్యాదులో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుభానీ తెలిపారు.



సంక్షేమ సారథికి
స్వాగతం.. సుస్వాగతం
ఫ్యాను గుర్తుకే ఓటేద్దాం
దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా
వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి
వారి ద్వారా ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను
వారి ఇంటి వద్దనే అందిస్తూ..
ప్రతిభ చూపిన వారిని అభినందించాలనే ఉద్దేశ్యంతో
వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా
నేడు తాడికొండ నియోజకవర్గం
ఫిరంగిపురం విచ్చేయుచున్న
మనందరి అభిమాన నాయకుడు
మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి గారికి
స్వాగతం.. సుస్వాగతం...
బహిరంగ సభ :
ది. 15-02-2024 మ॥ 3గం॥లకు
స్థలం : ఫిరంగిపురం
మేకతోటి సుచరిత
హోమ్ శాఖ మాజీ మంత్రివర్యులు,
ప్రత్తిపాడు శాసనసభ్యురాలు,
తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త
మేకతోటి దయాసాగర్
Rtd. IRS
మేనేజింగ్ డైరెక్టర్ మచిలీపట్నం పోర్ట్
అభివృద్ధి కార్పొరేషన్
మనందరికి కావలసిన అవసరాలను అడిగిన వెంటనే తీరుస్తూ... నిత్యం మనకు
అందుబాటులో ఉంటున్న వాలంటీర్లను అభినందిస్తున్న ఈ కార్యక్రమానికి
ప్రజలు, కార్యకర్తలు, నాయకులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయ ప్రార్థన...